# మేలు చేసిన బీఆర్ఎస్సా? మోసం చేసిన కాంగ్రెస్సా ?

- ఎవరు కావాలో తేల్చుకోవాలి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్



బంజేరుపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి ఈశ్వర్‌ను ఎత్తుకొని ఊరేగిస్తున్న పార్టీ నాయకులు

ధర్మారం, నవంబర్ 8: 'కాంగ్రెస్ ఉమ్మడి రాష్ట్రాన్ని పదకొండు సార్లు పాలించింది. అభివృద్ధిని మరిచి అన్నివర్గాలను దగా చేసింది..కానీ బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదేండ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించింది. ప్రజలు ఆలోచించండి.. మోసం జేసిన కాంగ్రెస్ కావాల్నా? మేలు జేసిన బీఆర్ఎస్ కావాలా? తేల్చుకోండి' అంటూ ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి మండలంలోని బంజేరుపల్లి, పెరికపల్లి, లంబాడి తండా (కే) గ్రామాల్లో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొప్పులకు మహిళలు బతుకమ్మలతో నుదుట తిలకందిద్ది స్వాగతం పలికారు. ఆయాచోట్ల ప్రచారానికి విశేష స్పందన లభించింది. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లా నడిపించారని కొనియాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు లాంటి బృహత్తర స్కీంలను అమలు చేసి పేదల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. 24 గంటల ఫ్రీ కరెంట్, రైతుబంధు, రైతుబీమా పథకాలు తేవడమే గాకుండా ప్రాజెక్టులు నిర్మించి రైతాంగానికి అండగా నిలిచారని చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మార్చివేశారని పేర్కొన్నారు. మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ. 400కే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్‌కార్డులకు సన్నబియ్యం, ఆసరా పింఛన్ల పెంపు, రూ. 5లక్షల బీమా తదితర పథకాలను అమలు చేయనున్నారని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ తప్పుడు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కండ్ల ముందర కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పద్మజ, విండో చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, వైఫ్ ఎంపీపీ మేడవేణి తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు రామారావు, సర్పంచులు సాగంటి తార, కళ్లెం గంగారెడ్డి, మొట్టే లక్ష్మి, ఎంపీటీసీలు మోతే సుజాత, భూక్య సరిత, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, కిలావనపర్తి ఉప సర్పంచ్ స్వరూపరాణి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు మోతె అంజయ్య, గొల్ల శెట్టి కంటేశ్వర్, సత్తనవేని సదయ్య, ఆవుల శ్రీనివాస్,కొత్త మోహన్, తదితరులు ఉన్నారు.

# నామినేషన్ ఆశీర్వాద సభకు తరలిరండి



నామినేషన్ ఆశీర్వాద సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్షణ్‌రావు

- మళ్లీ గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా
- విరివిగా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసుతో కలిసి సభ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, నవంబర్ 8: పట్టణంలోని జవాహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం ఖని చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 2018లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తనను 26 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజలను ఎన్నటికీ మరువబోనన్నారు. తన హయాంలో రామగుండానికి మెడికల్ తెచ్చానని చెప్పారు. కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం నిరంతరం తపించానని పేర్కొన్నారు. వందల కోట్లు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. మళ్లీ గెలిపిస్తే ముంపునకు గురవుతున్న లోతట్టు ప్రాంతా ల రక్షణ కోసం గోదావరి నదికి కరకట్టను నిర్మించాల్సి ఉందని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల, మైనింగ్, పాలిటెక్నిక్, ఐటీ, ఇండస్ట్రీయల్ పార్కులు, స్వశక్తి భవనాలు, క్రీడా ప్రాంగణాలు మరెన్నో చేపట్టాల్సి ఉందన్నారు. మరోమారు కేసీఆర్ గొప్ప అవకాశమిచ్చారనీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించి రుణం తీర్చుకుంటానని స్పష్టంచేశారు. సమావేశంలో మేయర్ అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, మూల విజయారెడ్డి, కౌశిక హరి, మురళీధర్ రావు, రామస్వామి, మాదాసు రాంమ్మూర్తి, డా.వాసంపల్లి ఆనంద్ బాబు, శంకర్ గౌడ్, దేవరాజ్, పిల్లి రమేశ్, చిప్ప రాజేశం, మండ రమేశ్, కొమురయ్య ఉన్నారు.

# ప్రజలే నా కుటుంబ సభ్యులు

- ఈ మట్టిలో పుట్టిన బిడ్డను.. మాటకు కట్టుబడి ఉంట
- బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- భూపాలపల్లి జడ్పీ, మంథని బల్దియా చైర్‌పర్సన్లు శ్రీహర్షిణీ, శైలజతో కలిసి నామినేన్ దాఖలు



మంథనిలో నినామినేషన్ అనంతరం బయటికి వస్తున్న పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 8: 'ఈ మట్టిలో పుట్టిన బిడ్డను..ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గ ప్రజలే నా కుటుంబసభ్యులు..అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రకటించారు. భూపాలపల్లి జడ్పీ, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్లు జక్కుల శ్రీహర్షిణీ, పుట్ట శైలజ, బీఆర్ఎస్ సీనియర్ నేత మాదాడీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది శశికాంత్‌కాచేతో కలిసి బుధవారం మంథనిలోని ఆర్వో ఆఫీసులో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ బిడ్డనైన తనకు సీఎం కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ నుంచి మూడోసారి మంథని ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిందన్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ప్రాంతాన్ని గణనీయంగా అభివృద్ధి చేశానని చెప్పారు. తన తల్లి పుట్ట లింగమ్మ పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని పేర్కొన్నారు. మళ్లీ దీవించి అసెంబ్లీకి పంపిస్తే అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ విద్యార్థులకు హైదరాబాద్‌లో ఉండి చదువుకునేందుకు రెండు హాస్టళ్లను సొంతంగా ఏర్పాటు చేస్తామన్నారు. నిరుపేదలకు సాముహిక వివాహాలు, ఇల్లు లేని వారికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయడంతో ఇంటి నిర్మాణానికి సొంతంగా సాయం చేస్తానని భరోసా నిచ్చారు. తనను గెలిపిస్తే సీఎం కేసీఆర్ వెయ్యి కోట్లు ఇస్తానని నిన్నటి ఆశీర్వాద సభలో ప్రకటించడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈ నిధులతో మహదేవపూర్ ఐటీడీఏ కేంద్రం, ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం తదితర పనులు చేస్తానని చెప్పారు. బలహీనవర్గాలకు చెందిన తనను మంథని నుంచి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, ఎక్కటి ఆనంతరెడ్డి, శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, యాకుబ్, వీకే. రవి, శ్రీపతి బానయ్య, నక్క నాగేంద్ర, కొట్టే రమేష్, సెగ్గెం రాజేశ్, పిల్లి శేఖర్ పాల్గొన్నారు.

# బ్యాంకర్లు సహకరించాలి



పెద్దపల్లి : సమీకృత కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్

- ఖాతాల్లో లావాదేవీలపై దృష్టిపెట్టాలి
- పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, నవంబర్8: అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎలక్షన్ యంత్రాంగానికి బ్యాంకర్లు సహకరించాలని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ కోరారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లో బ్యాంక్ అధికారులతో సమావేశమయ్యారు. ఖాతాల్లో నగదు బదిలీపై దృష్టి పెట్టాలని నిర్దేశించారు. జిల్లాలోని 3 నియోజకవర్గాల పరిధిలో స్టాటిస్టికల్ సర్వేలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకు ఖాతాల నుంచి తరచుగా లావాదేవీలు జరిగితే వాటిని పరిశీలించాలని, ఒకేసారి పెద్ద మొత్తంలో విత్‌డ్రా జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి రోజూ ప్రతి బ్యాంక్ నుంచి జరిగే అనుమానాస్పద లావాదేవీలు, అధిక మొత్తంలో జరిగే లావాదేవీల సమాచారం సాయంత్రం 6 గంటల వరకు రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి శ్రీమాల, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, నాబార్డ్ ఏజీఎం ఎన్. జయ ప్రకాష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మద్యం నిల్వలపై గట్టి నిఘా పెట్టాలి

జిల్లాలోని మద్యం దుకాణాల్లో మద్యం నిల్వలపై గట్టి నిఘా పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్, జిల్లా ఎక్సైజ్ అధికారులకు సూచించారు. బుధవారం ఎన్నికల నిర్వహణపై ఎక్సైజ్ అధికారులతో సమీక్షించారు. ఓటర్లకు ప్ర లోభపెట్టేందుకు అధికంగా మద్యం డంప్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. వైన్‌షాపుల్లో ఎప్పటికప్పుడూ మద్యం నిల్వలను తనిఖీ చేయాలని, రోజువారిగా అమ్మకాల వివరాలను సేకరించి ఎన్నికల అధికారులకు పంపించాలని నిర్దేశించారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

# కారు జోరుకు ప్రతిపక్షాలు బేజారు

- అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించండి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో బీజేపీ నేతల చేరిక

పెద్దపల్లి, నవంబర్ 8: పెద్దపల్లి నియోజకవర్గంలో కారు జోరుకు ప్రతిపక్షాలు బేజారవుతున్నాయని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి రూపురేఖలు మారాయని చెప్పారు. ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లికి చెందిన బీజేపీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ పెండ్యాల తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్ పెండ్యాల వెంకటరమణారెడ్డి, తుంగ మల్లయ్య, ఒలిపిరెడ్డి పోశెట్టి, ఎండీ హబీబ్, శంకర్, శ్రీనివాస్ తదితరులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం పరితపిస్తున్న బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలువాలని అర్థించారు. తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టే అభివృద్ధి, పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గులాబీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్ కుమార్, హనుమంతు, కరుణాకర్ రెడ్డి, రాజు, రామ కృష్ణ, మల్లారెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.